www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 44 | ఆదివారం | 28 జులై 2024




### శ్రీలంకపై టీమిండియా అద్భుత విజయం

8 లో..



## బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ

- హరీశ్‌రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన
- అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు
- బీఆర్‌ఎస్ దివాలా తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం
- కేసీఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవాళ్లం
- హరీశ్‌రావుకు డిప్యూటీ సీఎం భట్టి కౌంటర్

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణ లతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీశ్‌రావు తనదైన శైలిలో ప్రభుత్వ లోపాలను, తప్పులను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా

మిగతా 3 లో

# అవినీతికి పరాకాష్ఠగా కేసీఆర్ పాలన



### పదేళ్లలో దోపిడీ చేయని రంగం లేదు

- గొర్రెల స్కామ్, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కామ్
- గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి
- అబద్ధాలతో సభను ఇంకా తప్పుదోవ పట్టించలేరు
- అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సీఎం రేవంత్

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చి సందర్భంగా హరీశ్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్‌ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజ లను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంట ర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దే వా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొ ట్టి.. చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి.. సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్

మిగతా 2 లో

### ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ఓట్లు అడుగుతాం

- ఈ నాలుగేళ్లలో మెట్రోను పూర్తిచేసే బాధ్యత మాదే
- అవసరమైతే అక్బరుద్దీన్‌ను కొండగల్‌లో గెలిపిస్తా
- డిప్యూటీ సీఎంను చేస్తానంటూ రేవంత్ ఆసక్తికర ప్రకటన
- ఎంఐఎంలో సంతోషంగా ఉన్ననంటూ అక్బర్ సమాధానం

2 లో..

### తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

- ఏపీకి రాజధాని లేదు కనుక ఎక్కువ నిధులు ఇచ్చాం
- కేంద్రమంత్రి రామదాస్ అథవాలే వెల్లడి

2 లో..



### నీతి ఆయోగ్ భేటీ నుంచి మమత వాకౌట్

- తను మాట్లాడకుండా మైక్ ఆఫ్ చేశారని ఆరోపణ
- నిధుల గురించి ప్రస్తావిస్తే ఇలా చేస్తారా.. అని మండిపాటు

2 లో..



### దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది?

- చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ?
- హరీశ్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్

3 లో..



### బీఆర్‌ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

- ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క

3 లో..



## వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.2లక్షల కోట్లు

### బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం

- తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం
- ఆదాయ,వ్యవయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్
- నీతి అయోగ్ భేటీకి వెళ్లకపోవడం రేవంత్ తప్పు
- మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ప్రజానావ:**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శలో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభ్కెఎనిమిది వేల కోట్లు, మహిళల అభవృద్ధికి మూడు కోట్లు, గ్రావిరీణ అభివృద్ధి

మిగతా 2 లో




# మరోమారు పెరిగిన గోదావరి వరద

- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక
- ధవళేశ్వరం వద్ద ఉధృతంగా గోదావరి పరవళ్లు

**భద్రాచలం, ప్రజానావ:**

ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉద్ధృతి పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా.. రెండో ప్రమాద హెచ్చరిక కొన సాగించారు. తాజాగా, నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉద్ధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. భోదాపురం, కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 12.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. లంక గ్రామాల్లో వరద నీరు చుట్టుముట్టడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



### కశ్మీర్‌లో మరో ఘోర ప్రమాదం

2 లో..


- అదుపుతప్పి లోయలో పడ్డ వాహనం
- 8మంది ప్రయాణికుల దుర్మరణం

### నేడే లాల్ దర్వాజా మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు
- బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

2 లో..





### శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

- సుంకేసుల నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ
- తుంగభద్రకు పెరిగిన వరద ప్రవాహం

2 లో..

## వ్యవసాయ అనుబంధ రంగాలకు

# రూ.2లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్ లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్లో లక్షల మంది తెలంగాణ మహిళల కు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రావిరీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి డుమ్మా కొట్టడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడస్తున్నట్లుంది. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం. భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడం నీతి ఆయోగ్ సమావేశం లక్ష్యం. ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లలేదు. కాంగ్రెస్, భారాస నేతలు అవకాశవాదులు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే భాజపాకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అవకాశమొస్తే కాంగ్రెస్‌లో భారాస విలీనమవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. బ్రోకర్లకు కవిరీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అధిక వడ్డీలకు అప్పు తీసుకువస్తే రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందేనని చెప్పారు. కాళేశ్వరంపై ఆ రెండు పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్‌పై కేంద్రాన్ని నిధులు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదని బండి సంజయ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హావిరీలకు సంబంధించి బడ్జెట్ ఎలాంటి కేటాయింపులు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆదాయానికి, వ్యయానికి పొంతనే లేదన్నారు. కాంగ్రెస్ 420 హావిరీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. రుణమాఫీకి 30 వేల కోట్లు అవసరమని చెప్పి.. కేవలం 15 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాని ఫోటో పెట్టి తీరాల్సిందే అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను విరీరు చేయవద్దని బండి సంజయ్ హితవుపలికారు. కాళేశ్వరంకు పోయిన వాళ్ళందరూ నాస్తికులే అని.. అందుకే గుడి యొక్క సాంప్రదాయాలను పాటించలేదని బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. గర్భగుడి లోపలికి వెళ్లే ముందు ఎలా ఉండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలీదా అని ప్రశ్నించారు. అవకాశం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కలిసినా ఆశ్చర్యపోనవసరం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కేంద్రాన్ని దూషించారు కాబట్టే.. తిరిగి మొహం చెల్లక నీతి ఆయోగ్ సమావేశానికి కాంగ్రెస్ హాజరు కావడంలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రాన్ని నష్టాన్ని చేకూరుస్తుందని కేంద్రమంత్రి వెల్లడిరచారు.. కొంత మంది మంత్రుల భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. విమర్శలు చేయాలి తప్ప వ్యంగ్య వ్యాఖ్యలు సరికాదని.. గత ప్రభుత్వం మాదరిగా ఇప్పటి ప్రభుత్వంలోని మంత్రులు కూడా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీపై విమర్శలు గుప్పిస్తారన్నారు. కేంద్ర సహాకారాన్ని కేసీఆర్ తీసుకోలేదని.. అందుకు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని కొత్త అసెంబ్లీ సాక్షిగా మంత్రులే దుయ్యబట్టారని తెలిపారు. పదేళ్లుగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాట్లాడలేదన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ కూడా కేంద్రానికి సహకారం అందిస్తారా? లేక గత ప్రభుత్వం మాదిరిగానే ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ అహంకారం ఏమాత్రం తగ్గలేదన్నారు. గతంలో షాడో సీఎంగా ఉన్న నువ్వు.. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేసినప్పుడు సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ పెట్టాలని కేంద్రాన్ని గతంలో ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. నిన్నటి రాష్ట్ర బడ్జెట్‌లో సిరిసిల్ల రాష్ట్ర పరిశ్రమపై ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. తెలంగాణకు కేంద్రం ఎంతో చేసినప్పటికీ నిన్నటి అసెంబ్లీలో కేంద్రా నికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమా?.. లేక కోట్లాటలా అని ప్రశ్నిం చారు. కేసీఆర్ పంథాన్నే నేడు కాంగ్రెస్ సర్కార్ పాటిస్తోందని విరుచుకుపడ్డారు.

# అవినీతికి పరాకాష్ఠగా కేసీఆర్ పాలన

(మొదటిపేజీ తరువాయి)



అయ్యారు. భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్ రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూము లు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుక మ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్ధాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు విరీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పు కుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డ్‌ల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యు లు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజ ల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానా యకుడిగా తనపై ఉందన్నారు రేవంత్.. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్న ట్లు హాఫ్ నాలెడ్జ్ ..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయి చూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు విరీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడి నట్లు మాట్లాడుతున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. విరీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒ ప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద విరీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం పై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్టిబ్యూష్రన్ ట్రాన్స్ఫార్మర్స్‌కు విరీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్ధాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. 'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్‌నూ దోపిడీకి ఉపయోగించు కున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకుల ను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి...ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. ఆని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధి కారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'విరీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్క లు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడం లేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్ష ల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రం లో కలుస్తున్నా... రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కా దు. అని రేవంత్ సూచించారు. బీఆర్ఎస్ నిజాయితీ పాల న అందించి ఉంటే... బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీ పై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇకపోతే తెలంగాణలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని హరీశ్ రావు అన్నారు. 8 నెలల్లో లక్షకు పైగా కేసులు నమోదయ్యాయని చెప్పారు. నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో కేటాయింపులు లేవన్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మర్డర్లు, రేప్‌లు జరిగాయని..లా అండ్ ఆర్డర్ ను కాపాడాలని కోరారు హరీశ్ రావు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్బాబు లేచి ఘాటుగా స్పందంచారు. పట్టపగలు పెద్దపల్లి జిల్లాలో లాయర్ దంపతులను చంపితే దిక్కు లేదని , విరీరా శాంతిభద్రతల గురించి మాట్లాడేదని అన్నారు.

# ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ఓట్లు అడుగుతాం

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ అసెంబ్లీలో చర్చ దుమ్మురేపేలా రసవత్తరంగా సాగింది. గత పదేళ్లలో లేని చర్చలు, మాట్లాడే అవకాశాలు కనిపించాయి. విపక్షాల విమర్శలు.. ప్రభుత్వం కౌంటర్.. ఇలా వాడీవేడిగా బడ్జెట్ పై వాదోప వాదాలు కొనసాగుతున్నాయి.. ఈ తరుణంలోనే.. శనివారం అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకి బంపర్ ఆఫర్ ఇచ్చారు.. అది కూడా డిప్యూటీ సీఎం పదవితో పాటు.. ఏకంగా తన పక్కనే కూర్చొబెట్టు కుంటానంటూ పేర్కొన్నారు. దీనికి స్పందించిన అక్బరుద్దీన్ తాను ఎంఐఎం పార్టీలో సంతోషంగా ఉన్నానంటూ వ్యాఖ్యానించారు.. అసెంబ్లీలో ఏం జరిగిందో పరిశీలిస్తే.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పదేళ్లు సమయం ఇచ్చారని.. తమకు నాలుగేళ్ల సమయం ఇస్తే చాంద్రాయణగుట్ట మెట్రో స్టేషన్ లో మిమ్మల్ని ఓటు అడుగుతానంటూ పేర్కొన్నారు. తాను గతంలో ఓబీసీ వ్యక్తికి టికెట్ ఇచ్చానని.. తమకు కూడా ఓబీసీలపై ప్రేమ ఉందని.. ఎంఐఎం అతని గెలుపు కోసం సహకరించాలం టూ కోరారు.. ఈ క్రమంలో.. అక్బరుద్దీన్ స్పందిస్తూ తాము ఎటువెళ్లాలంటూ ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీఫామ్‌పై కొడంగల్ నుంచి అక్బరుద్దీన్ పోటీ చేస్తే గెలిపించే బాధ్యతను తీసుకుంటా నని సీఎం రేవంత్ అన్నారు. చీఫ్ ఎన్నికల ఏజెంట్‌గా ఉండి ఆయనను గెలిపిస్తానని తెలిపారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎంగా అక్బరుద్దీన్‌ను తన పక్కనే కూర్చోబెట్టు కుంటానని చెప్పారు. అయితే, రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ.. మజ్లిస్ పార్టీలో తాను సంతో షంగా ఉన్నానని తెలిపారు. చివరి శ్వాస వరకు ఎంఐఎం పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇద్దరూ సరదాగా మాట్లాడుకోవడంతో సభలో నవ్వులు విరిశా యి.. ఓ వైపు సీఎం.. మరోవైపు ఎంఐఎం ఫ్లోర్ లీడర్ వ్యాఖ్యలను అందరూ ఆసక్తిగా వింటూ నవ్వుకున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ అభివృద్ధిపై మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలును తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. మెట్రోలోనే వచ్చి ఓల్డ్ సిటీలో ఓట్లు అడుగు తాం. ఒకవేళ అలా జరగని పక్షంలో వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని కాంగ్రెస్ తరఫున కొడంగల్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయిస్తాం. కాంగ్రెస్ బీఫారమ్ విరీద పోటి చేయించి, అక్బరుద్దీన్ ను గెలిపించుకుంటాం. ఆపై డిప్యూటీ సీఎంగా పదవిలో కూర్చోబెడతాం' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.

## తెలంగాణ అభివృద్ధికి

# కేంద్రం కట్టుబడి ఉంది

### ఏపీకి రాజధాని లేదు కనుక ఎక్కువ నిధులు ఇచ్చాం

### కేంద్రమంత్రి రామదాస్ అథవాలే వెల్లడి

**మెదక్, ప్రజానావ:** తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి రామదాస్ అథవాలే తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని లేకపోవడంతో ఎక్కువ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలు సమానమేనని వివరించారు. దేశంలోని 85 శాతం మంది పేదల కోసం మోదీ సర్కార్ పనిచేస్తుందని చెప్పారు. శనివారం మెదక్ బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే , మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామదాస్ అథవాలే మాట్లాడుతూ... కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాజిక, ఆర్థిక న్యాయం దిశగా ఉందని ఉద్ఘాటించారు. సబ్ కా సాత్ సబ్‌కా వికాస్ కోసం మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి గ్యారెంటీ అవసరం లేకుండా ముద్ర రుణాలను రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచినట్లు వ్యాఖ్యానించారు. ఉజ్వల యోజన పథకం ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా పేదలకు 3 కోట్ల ఇల్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఒక్క ఎంపీ సీటు రాలేదని బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చారని తెలిపారు. సౌత్ ఇండియాలో ఎన్డీయే మెజార్టీ స్థానాలు సాధించిందని.. అందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకాలేదని.. ఐదేళ్లు మోదీ నేతృత్వంలో పనిచేస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం తమ పార్టీ పనిచేస్తుందని రామదాస్ అథవాలే పేర్కొన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి పోకున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులు వస్తాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. కేంద్రం రూ.26 వేల కోట్లను కేటాయించిందని రాష్ట్ర బ్జడెట్ సమావేశంలోనే ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ అవగాహన లేకుండా కేంద్ర బ్జడెట్‌పై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తున్నామని బట్టకాల్చి విరీదేసి కాంగ్రెస్ సీట్లు పెంచుకుందని ఆరోపించారు.

## నీతి ఆయోగ్ భేటీ నుంచి

# మమత వాకౌట్

**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నీతి ఆయోగ్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురిం చి మాట్లాడటం ప్రారంభించగానే తన మైక్ ఆఫ్ చేశారని ఆరోపిస్తూ ఆమె సమావేశం నుంచి బయటకు వచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపారని, రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ మాట్లాడటం ప్రారంభించగానే వారు నా మైక్ ఆపేశారు. నేను మాట్లాడకుండా అడ్డుకున్నారు. ఎందుకు వివక్ష చూపుతున్నారని నేను ప్రశ్నించాను. విపక్షాల నుంచి హాజరైంది నేను ఒక్కదాన్నే. నన్నొక్కదాన్ని కూడా వారు ఆపారు. మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు నాకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమే అని మమత ఆరోపించారు. ఈ చర్య అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందికే వస్తుందని విమర్శించారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని అన్నారు. ఆమె ఆరోపణలపై భాజపా స్పందించింది. కొందరు నీతి ఆయోగ్‌ను ఒక వేదికగా మార్చుకున్నారని అన్నారు.

# నేడే లాల్ దర్వాజా మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు
- బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**హైదరాబాద్, ప్రజానావ:** భాగ్యనరంలోని పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో 330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు. బోనాలను పురస్కరించుకుని లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీమండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత బస్తీలోని ఫలక్‌నుమా, చార్మినార్, బహదూర్‌పురా, మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28, 29 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆదివారం బోనాల ఊరేగింపు, సోమవారం ఘటాల ఊరేగింపు పాతబస్తీలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు అదనపు సీపీ వెల్లడించారు. అక్కన్న మాదన్న దేవాలయం నుండి నయాపూల్ వరకు ఏనుగుపై ఈ భారీ ర్యాలీ తెల్లవారుజాము నుండి రాత్రి వరకు కొనసాగుతుంది. కాగా.. లాల్ దర్వాజ దేవాలయం, ఎంజీబీఎస్, రెత్తి÷ల్, జేబీఎస్ వద్ద హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 9959226154, 9959226160 నంబర్లలో సంప్రదించవచ్చని వెల్లడించారు. హిమ్మత్‌పురా నుంచి షంషీర్‌గంజ్ వైపు వెళ్లే వాహనాలను గౌలిపురా, సుధా టాకీస్ మీదుగా మళ్లిస్తారు. చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను గౌలిపుర, నాగుల్చింత మీదుగా మళ్లిస్తారు. మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను జహనుమా, గోశాల, తాడ్‌బాన్, ఖిలావత్ మీదుగా మళ్లిస్తారు. ఇంజిన్ బౌలి నుండి షంషీర్‌గంజ్ వైపు వచ్చే వాహనాలను మళ్లించడం జరుగుతుంది.

## కశ్మీర్‌లో మరో ఘోర ప్రమాదం

### అదుపుతప్పి లోయలో పడ్డ వాహనం

### 8మంది ప్రయాణికుల దుర్మరణం

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్సుం ప్రాంతంలో ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణా లు కోల్పోయారు. వీళ్లలో ఐదుగురు చిన్నారులు. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. మృతుల్లో ఓ పోలీస్ కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అనంత్‌నాగ్ జిల్లాలోని దక్సుంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పిందని, నేరుగా లోయలో పడిపోయిందని ప్రాథమికంగా తేల్చారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఘటనా స్థలంలోనే అందరూ చనిపోయారు. అంతకు ముందు కూడా దొడ జిల్లాలో ఈ తరహా ప్రమాదమే జరిగింది. ఓ బస్ లోయలో పడిపోయిన ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోయింది. 9 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. ఈ మధ్య కాలంలో ఇక్కడ వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జులై 21వ తేదీన రాజౌరీలో రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పో యారు. 8 మందితో వెళ్తున్న ట్యాక్సీ చలన్ గ్రామంలో ఓ లోయలో పడిపోయింది. అంతకు ముందు జులై 13న దొడ జిల్లాలో ప్రమాదం జరిగి 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.

## శ్రీశైలం జలాశయానికి

# భారీగా వరద

- సుంకేసుల నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ
- తుంగభద్రకు పెరిగిన వరద ప్రవాహం

**శ్రీశైలం, ప్రజానావ:** శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 2,97,886 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 19,683 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 2,92,861క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 99,736 క్యూసెక్కుల నీరు శ్రీశైలంకు చేరుకుంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా, ప్రస్తుతం 866.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 127.5950 టీఎంసీలు ఉన్నాయి. 53,795 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి శివారులోని సుంకేశుల జలాశయానికి వరద పోటెత్తింది. ఎగువ నుంచి 82,300 క్యూసెక్కుల వరద వస్తుండగా.. 20 గేట్లు ఎత్తిన అధికారులు నీటిని విడుదల చేశారు. దీంతో 75,220 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి తరలివెళ్తోంది. సుంకేశుల పూర్తి స్థాయి నీటి నిల్వ 1.235 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.507 టీఎంసీలుగా ఉంది. తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం పెరిగిందని డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జలాశయానికి 1,03675 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో 1631.68 అడుగులకు గాను 100.52 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. పలు కాల్వలకు, నదికి 1,17,571 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది?

- చెండాడుతానన్న ఆయన ఎక్కడ?
- హరీశ్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కోమటిరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై సీరియస్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...అసలు హరీశ్ కు నాలెడ్జే లేదని కౌంటర్ ఇచ్చారు. ఆకారాం పెరిగింది కానీ తెలివి లేదన్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. 24 గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారో హరీశ్ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ పరిశీలనకు వెళ్లి లాగ్ పరిశీలిస్తే బండారం బయటపడిందని అన్నారు. దీంతో సబ్‌స్టేషన్లలో ఆనాటి ప్రభుత్వం లాగ్ బుక్కులను లాగేసుకుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దళితుడిని సీఎంను చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేదన్నారు. డబుల్ ఇల్ల సంగతేంటని ప్రశ్నించారు. హరీశ్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. కేసీఆర్ రాలేకనే హరీశ్ ను సభకు పంపించారని చెప్పారు. సభలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ సభకు రాలేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. అబద్దాలు, గారడీలంటేనే బీఆర్ఎస్ అని చెప్పారు. హరీష్ రావు బ్జడెట్ పై కాకుండా రాజకీయాలు సభలో మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యమంలో కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా అన్నారు. దళితున్ని సీఎం చేయకపోతే తలనరుక్కుంటా అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌పై చీల్చి చెండాడుతా అన్నారు కేసీఆర్.. ఈరోజు ఏం చీల్చుతారో అని నేను అసెంబ్లీకి వచ్చాను కానీ కేసీఆర్ రాలేదన్నారు. కేసీఆర్‌కు సభకు రావాలంటే భయం.. అందుకే వీళ్లను పంపాడన్నారు. గతంలో హరీష్ రావు ఒక డమ్మీ మంత్రి అన్నారు. కేసీఆర్ సభకు రాలేక హరీష్ రావును పంపారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

# మేడిగడ్డపై దుష్ప్రచారం తగదు

**మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్, ప్రజానావ:** వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్లు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డీఎస్ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

# నగర మౌలిక సదుపాయాలకు రూ.10వేల కోట్లు

- నగరానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిందేమిటి
- మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ బడ్జెట్‌లో హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నగర అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పారు. గతంలో టూరిజం మంత్రిగా ఉన్న ఆయన నగరానికి ఒక్క రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్‌రెడ్డి ఎన్ని నిధులు తెస్తారో చెప్పాలి. ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరానికి రూపాయి తీసుకురాలేని వాళ్లకు కేంద్ర మంత్రులుగా ఉండే అర్హత లేదు. కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చింది. కేంద్రం నిధులు ఇవ్వలేదని మేం అంటుంటే.. భాజపా వాళ్లు మా దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారు. కిషన్‌రెడ్డి అఖిలపక్షాన్ని మోదీ వద్దకు తీసుకువెళ్తే రావడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విభజన హామీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత భాజపా ప్రభుత్వంపై ఉంది. హైదరాబాద్ నగరానికి కేంద్రం ఏం ఇస్తుందో కిషన్‌రెడ్డి చెప్పాలి. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్తాం. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయం నేపథ్యంలో నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లకుండా నిరసన తెలుపుతున్నాం. కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి పూర్తి అయింది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడంతో మనకు నష్టం జరిగింది. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారాస నేతలు వెళ్లారు. రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

# బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఇది అబద్దాల బ్జడెట్. రూ. 18,228 కోట్లు ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా ఎలా వస్తుందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. ఎలా ఆదాయం పెంచుతారో చెప్పాలి? ఎక్సైజ్ శాఖను చూస్తే కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి. 2023-24లో ఎక్సైజ్ ప్రతిపాదిత ఆదాయం రూ. 19,884 కోట్లు. ఇప్పుడు రూ.25,617కోట్లు పెట్టారు. పోయిన సంవత్సరం కంటే రూ.7,773కోట్లు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ.42వేల కోట్లు రావాలంటే గల్లీకో బెల్ట్ షాప్ పెట్టాలి. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట చెబుతోంది. ప్రజలను పీల్చి పిప్పి చేసి ఆదాయం రాబడతమని మంత్రి జూపల్లి ఒప్పుకున్నారు.' అంటూ ఎక్సైజ్ విధానంపై తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారు. ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన. టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారు. మేము అలా కానివ్వం అని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. 'ఎన్నికలప్పుడు బెల్ట్ షాపులు ఎత్తేస్తమని చెప్పారు. మరి బెల్ట్ షాపులు ఎత్తేసి ఎలా ఆదాయం పెంచుకుంటారో చెప్పాలి? నాన్ టాక్స్ రెవెన్యూ గత ఏడాది రూ.23వేల కోట్లు వచ్చింది. ఈసారి రూ. 35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో పెట్టారు. రైతు రుణాల కోసం మేము భూములు అమ్మామని ఆనాడు రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు రచ్చ చేశారు. ఇప్పుడు రూ. 10 వేల కోట్లు భూములు అమ్మి ఆదాయం సమకూర్చుంటామని చెప్పారు. ఇది వారి ద్వంద వైఖరి కాదా? రూ. 14 వేల కోట్లు అడిషనల్ రెవెన్యూ మొబులైజేషన్ అన్నారు. ఆ బ్రహ్మ పదార్థం ఏంటో? అదెలా వస్తుందో? చెప్పాలి. రుణమాఫీకి బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు మాత్రమే పెట్టారు. మరి మిగిలిన రూ.5వేల కోట్ల పరిస్థితి ఏంటి? డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఆలస్యం చేసింది. మీరు ఆలస్యం చేయడం వల్ల వచ్చిన వడ్డీని రైతులు ఎందుకు కట్టాలి? నర్సాపూర్ నియోజక వర్గం కొత్తపేట గ్రామంలో సాధి ఆంజనేయులు అనే రైతుకు రూ. 90,575 అప్పు ఉంది. ఆయనకు డిసెంబర్ 9 తర్వాత నుంచి ఇప్పటి వరకు అయిన వడ్డీ కడితేనే రుణమాఫీ చేశారు. రూ.72వేల కోట్ల అప్పులు మేము అధికారంలోకి వచ్చేనాటికి ఉన్నాయి. మేము పదేళ్లలో చేసింది రూ. 4.26 లక్షల కోట్లు. కానీ, మేము రూ. 7 లక్షల కోట్లు



అప్పులు చేశామని భట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కరోనా, కేంద్ర విధాన నిర్ణయాల వల్ల రూ. 42 వేల కోట్ల అప్పులు అనివార్యంగా చేయాల్సి వచ్చింది. అవి కూడా తీసేస్తే మేము నికరంగా చేసిన అప్పు రూ. 3,86,890 మాత్రమేనని అని హరీష్ రావు వివరించారు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ఏ ప్రభుత్వ మైనా సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తే.. అవి ప్రజల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్స్, ఆరోగ్య శ్రీ, 108 సేవలను మార్చకుండా అమలు చేశాము' అని హరీష్ రావు వివరించారు. ఈ క్రమంలో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హరీష్ రావు మధ్య సంవాదం నడిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి హరీష్ రావు సవాల్ విసిరారు. భట్టి విక్రమార్క వస్తే.. రాష్ట్రంలో కరెంట్ ఎలా ఉందో అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద నిలబడి.. దారిలో వెళ్లే ప్రజలను అడుగుదామని అన్నారు. కరెంట్ సరఫరా పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాగుందా? 8 నెలల కాంగ్రెస్ పాలనలో బాగుందా? అని ప్రజలనే అడుగుదామన్నారు. తమ పార్టీలో ఉండి వెళ్లిన కేకే ఇంటికి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి వెళ్లినప్పుడు కరెంట్ పోయిందని గుర్తు చేశారు. ఇదే అంశాన్ని అన్ని పత్రికలు ప్రధాన శీర్షికలో ప్రచురించాయని పేర్కొన్నారు. ఇదే క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చురకలంటించారు. సభలో పదే పదే అడ్డుతగలకుండా ఉండే బాగుంటుందని హితవు చెప్పారు. జూపల్లిని ఉద్దేశించి నీ లిక్కర్ కత, మద్యం లెక్కలు అన్నీ చెప్తానంటూ సెటైర్లు వేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడిన హరీష్ రావు.. ప్రతిపక్ష నేతలు మాట్లాడేటప్పుడు తమను టీవీలో చూపించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీని చూపించడం లేదని కోడ్ చేశారు హరీష్ రావు. ఇక్కడ తమపైనా అలాగే వివక్ష చూపిస్తున్నారని అన్నారు. హరీష్ రావు ఆరోపణలకు స్పీకర్, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. రాహుల్ గాంధీ కంటే పదిరెట్లు ఇక్కడ చూపిస్తామన్నారు. రాహుల్ గాంధీ బాటలోనే తాము నడుస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులను టీవీలో చూపిస్తున్నామని చెప్పారు. కాగా, మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలకు హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. రాహుల్ బాటలో నడవటం కాదు.. ఆయన చెప్పినట్లు ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు.. సభలో తాను మాట్లాడటానికి సమయం ఇవ్వాలని హరీష్ రావు కోరారు. బడ్జెట్ కంటే ప్రధానమైనది సభకు ఏం ఉందదన్నారు.

బడ్జెట్‌పై ప్రసంగానికి సమయం ఇవ్వం అంటే ఎలా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాము చేసిన అప్పులు మాత్రమే చెబుతున్నారని.. తాము పెంచిన ఆస్తుల గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నిం చారు. ఇవన్నీ చెప్పడానికి తనకు సమయం కావాలని హరీష్ రావు కోరారు. 'బీఆర్ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.. ఆ సంఖ్య ప్రకారం మీకొచ్చే సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి' అని హరీష్ రావుకు స్పీకర్ సూచించారు. శ్రీధర్ బాబు సైతం హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. తాము ఎవరికీ భయపడమన్నారు. ఇప్పటికే హరీష్ రావు గంట మాట్లాడారన్నారు. ఆయన సమయం అయిపోయిందన్నారు. సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

# భట్టి బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం

- ఆదాయం చూపకుండా కేటాయింపులు
- ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు
- అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ
- బడ్జెట్ ప్రసంగంలో హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు. ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు. అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తున్నది. ఆలస్యం అయిందని రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 వందల పించన్ ఇస్తే బీఆర్ఎస్ పాలనలో రూ.2 వేలకు పెంచామని తెలిపారు. అధికారంలోకి రాకముందు రూ.4 వేలు పించన్ ఇస్తామన్నారు. ఆ 4 వేల పించన్ ఇంకా నాలుక మీదనే ఉందని ఎద్దేవా చేశారు. తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బ్జడెట్‌లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తోంది. ఆలస్యం అయిందని వడ్డీ రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతోందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సులు లేని 15 వందల గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర సన్నాలకు మాత్రమేనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణలో 90 శాతం దొడ్డు వడ్లు పండిస్తారని, దొడ్డు రకానికి బోనస్ ఇవ్వాలన్నారు. గృహజ్యోతి పథకంలో ఇబ్బందులున్నాయని, యువ వికాసం పథకంపై బ్జడెట్‌లో అసలు చర్చే లేదన్నారు. చేయూత గురించి ప్రభుత్వం మాటైనా మాట్లాడటం లేదని విమర్శించారు.



## బీఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు


**మంత్రి సీతక్క**

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శిలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పించన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.

# హైదరాబాద్‌లో కొత్త వైరస్

**• కలుషిత నీరు, ఆహారంతో వ్యాపిస్తున్న 'నోర్' వైరస్**
**• ఎక్స్ వేదికగా భాగ్యనగరవాసులను అప్రమత్తం చేసిన జీహెచ్ఎంసీ**

**ఖైరతాబాద్, ప్రజానావ:** హైదరాబాద్ నగరంలో మరో వైరస్ విజృంభిస్తోంది. వేగంగా వ్యాపించే నోరో వైరస్‌పై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగరవాసులను అప్రమత్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా జీహెచ్ఎంసీ పలు సూచనలు జారీ చేసింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భాగ్యనగరవాసులకు సూచనలు చేసింది. 'నోరో వైరస్ వ్యాధితో జాగ్రత్త!! కలుషిత నీరు, ఆహారం కారణంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.' అని పేర్కొంది. చలిజ్వరం, వాంతులు, విరేచనాలు, నీరసం, కడుపు నొప్పి, డీహైడ్రేషన్ ఈ నోరో వైరస్ లక్షణాలు అని పేర్కొంది. ప్రస్తుతం నోరో వైరస్ కేసులు నగరంలోని యాకుత్‌పురా, మలక్ పేట, డబీర్‌పురా, పురానాహవేలీ, మొఘల్‌పురలతో పాటు పలు ప్రాంతాల్లో నమోదయ్యాయి. నోరో వైరస్ బారిన పడినవారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి.
- కాచి చల్లార్చిన, వడపోసిన నీటిని తాగాలి.
- ఇంటిని, పరిసరాలను క్రిమిసంహారక మందులతో శుభ్రం చేసుకోవాలి.



## దోమలు నివారణకు డ్రైడే ఫ్రైడే తప్పనిసరి

**మండల హెల్త్ సూపర్వైజర్ శ్రీదేవి**

**కోనరావుపేట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మండల హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహించాలని, ఈ కార్యక్రమంతో దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చున్నారు. ప్రజలు ఇంటి చుట్టుపక్క నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్లు జమున, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## అధ్వానంగా రహదారులు

**మంగళపల్లిలో వరినాట్లు వేస్తూ నిరసన తెలిపిన యువకులు**

**కోనరావుపేట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలోని అంతర్గత రహదారులు చిన్నపాటి వర్షం కురిసినా చెరువులను తలపిస్తున్నాయి. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామ యువకులు శనివారం రోడ్లపై వరి నాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళపల్లి గ్రామంలో కురుస్తున్న చిన్నపాటి వర్షాలకే రోడ్లమీద నీరు నిల్వ ఉండడమే కాకుండా, బురదమయంగా మారి నడవలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో సందర్శించి రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊరడి మధు, ఉప్పుల శ్రీకాంత్, కొమిరెడ్డి జలంధర్, శాసన రాకేశ్, శ్రీనివాస్, ఉప్పుల రాకేష్, జలంధర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడి అరెస్టు

**ఖైరతాబాద్, ప్రజానావ:** భార్యను మానసికంగా, శారీరకరంగా వేధించడమే కాకుండా ఆమె ఆత్మహత్యకు కారణమైన భర్తను అరెస్టు చేసి కస్టడీకి తరలించారు. ఫిలింనగర్ పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లాకు చెందిన పసులు రాజు, గొల్లూరి ప్రణీత ఒకరినొకరు ప్రేమించుకొని, తల్లిదండ్రుల అనుమతి లేకుండానే వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి ఫిలింనగర్‌లోని బీజేఆర్ నగర్‌లో నివాసముంటూ ఇద్దరూ ఒక సెలూన్ పనిచేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఆర్థిక ఇబ్బందులు అధికమవడంతో రాజు డబ్బుల కోసం భార్య ప్రణీతతో రోజూ గొడవ పడేవాడు. తల్లిదండ్రుల వద్దకు వెళ్లి కట్నం తేవాలంటూ మానసికంగా, శారీరకంగా ప్రణీత వేధిస్తున్నాడు. అప్పటికే వేధింపులతో డిప్రెషన్‌లోకి వెళ్లిన ప్రణీత ఈ నెల 23న ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో పసుల రాజుపై కేసు నమోదవ్వగా, అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. శనివారం నిందితుడు రాజును అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిన చాకచాక్యంగా పట్టుకోవడంతో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఏసీపీ వెంకటగిరితో పాటు ఎస్‌హెచ్ఓ శ్రీనివాసులు, ఎస్ఐ విజయ్‌కుమార్, సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (వెస్ట్‌జోన్) ఎస్ఎం విజయ్ కుమార్ అభినందించారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల, ప్రజానావ:** జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేస్తూ, నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని, యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ తీసుకోవాల్సిన చర్యల పై ప్రతి 3 నెలలకు ఒకసారి జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

### విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాం

ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ మన జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. మన జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంకెన్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని, గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల మార్చే క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రమేశ్, రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి బాలమని, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత్ రావు, జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ భవాని, తదితరులు పాల్గొన్నారు.

## ఈచ్ వన్ సేవ్ వన్

**• సీపీఆర్‌పై అందరికీ అవగాహన ఉండాలి • కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



**సిరిసిల్ల, ప్రజానావ:** సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ అవగాహన ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. సీపీఆర్ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, వైద్యులకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. సీపీఆర్ పై అవగాహనతో విలువైన ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వయంగా సిపిఆర్ చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హ్రప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయినప్పుడు వారికి సి పి ఆర్ చేసినట్లయితేహాారిని ప్రమాదం నుండి కాపాడగలుగుతామని అన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయి, అందువలన సి.పి.ఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలన్నారు. దీనికై ప్రతి ఉద్యోగికి ఈ శిక్షణ అవసరం ఉందని తద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. కార్డియాక్ అరెస్టు అయిన వారికి వెంటనే సీపీఆర్ చేస్తూ, 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు. హాఈ దిశగా ప్రతి మండల కేంద్రంలోని ప్రజలకు,హాిబ్బంది, అధికారులకు శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంత రావు, ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్లు శిక్షణ ఇవ్వడం జరిగింది. సీపీఆర్ కార్డియో పల్మనరీ రీసోసియేషన్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు, స్పందనలో కీలకమైనదని, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు మరియు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని తెలిపారు. ఈహాశిక్షణ కార్యక్రమంలోహాడిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజగోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, వైద్యులు, జిల్లా అధికారులు, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సిరిసిల్ల, ప్రజానావ:** సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ పీ.హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని డాక్టర్ కృష్ణవేణి ని అడుగగా, మొత్తం 34 లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 24 పూర్తి చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## హైదరాబాద్‌లో రెండ్రోజులు మద్యం దుకాణాలు బంద్


**ఖైరతాబాద్, ప్రజానావ:** హైదరాబాద్‌లో బోనాల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అత్యంత వైభవంగా జరుపుకుంటున్న బోనాల పండుగ నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు, అవకతవకలకు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు మద్యం దుకాణాలు మూసివేయాలని నిర్ణయించారు. మహంకాళీ బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా నాన్ ప్రొప్రయిటరీ క్లబ్‌లు, స్టార్ హోటళ్లు, రెస్టారెంట్‌లతో సహా అన్ని మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. దీంతో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు అన్ని మద్యం షాపులు మూతపడనున్నాయి.



## వ్యక్తిపై కేసు నమోదు

**సిరిసిల్ల, ప్రజానావ:** ఇంటి పత్రాలు, ఖాళీ బాండ్ పేపర్స్ తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలకు అప్పులిచ్చి అక్రమంగా ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం నెహ్రూనగర్‌కి చెందిన దుబాల మొండయ్య అనే వ్యక్తి అవసరం ఉన్న వారికి అధిక వడ్డీలతో అప్పులిచ్చేవాడు. ఇందుకు అతను బాధితుల వద్ద నుంచి ఖాళీ బాండ్ పేపర్లతో పాటు ఇంటి పత్రాలను తాకట్టు పెట్టుకునేవాడు. ఒకవేళ బాధితులు అప్పులు కట్టకపోతే ఇచ్చిన అప్పు కంటే ఎక్కువ విలువ కలిగిన ఆస్తులను తన పేరుపై అక్రమంగా రిజిస్ట్రేజన్ చేసుకునేవాడు. ఇటీవల చాలామంది అమాయక ప్రజలు మొండయ్య మోసాలపై ఫిర్యాదు చేయడంతో శనివారం సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు డీఎస్పీ పేర్కొన్నారు. మొండయ్య చేతిలో మోసపోయిన బాధితులు చాలా మంది ఉన్నారని, వారు సిరిసిల్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ తెలిపారు.

# ఐక్యరాజ్యసమితిలో రామకథా పారాయణం




**న్యూయార్క్ :** ప్రముఖ కవి, తులసీ దాస్ రచించిన రామచరిత మానస్ను ఆధ్యా త్మిర వేత్త మొరారి బాపు న్యూయార్క్లోని ఐక్యరాజ్యసమితిలో తొలిసారి పారాయణం చేయనున్నారు. ఐరాసలోని ప్రతినిధుల డైనింగ్లో తొమ్మిది రోజుల పాటు ఈ పారయణం జరగనుందని మొరారి బాపు మీడియాకు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిని పరిరక్షించడంతో పాటు మానసిక ఆరోగ్యం, స్థిరమైన అభివృద్ధి వంటి సమకాలిన సమస్యల పరిష్కారానికి రామ కథలు మార్గం చూపుతాయన్నారు. రామాయణ సందేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రపంచంలో సోదర భావాన్ని పెంపొందించి సరిహద్దులకు అతీతంగా ప్రజలను ఏకం చేయడమే లక్ష్యమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ కి చెందిన మొరారి బాపు ఆధ్యాత్మికవేత్త. ఆయన గత 60ఏళ్లుగా శ్రీలంర, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, కెన్యా, యునైటెడ్ ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్, జపాన్ లతో సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక నగరాలు, పుణ్యక్షేత్రాల్లో రామకథలు పారాయణం చేస్తున్నారు.

# అమర్‌నాథ్ యాత్రకు ఐఎస్ఐ కుట్ర!



**జమ్మూ:** పవిత్ర అమర్‌నాథ్ యాత్రకు ఉగ్ర ముప్పు పొంచి ఉందా. అంటే అవుననే అంటున్నాయి నిఘా వర్గాలు. పవిత్ర యాత్రలో విధ్వంసం సృష్టించేందుకు పాకిస్థాన్ కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలకు శుక్రవారం సమాచారం అందింది. ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సా సహకారంతో ఐఎస్ఐ ఈ కుట్రకు తెరతీసినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. తీర్థయాత్ర సమయంలో సామాన్య పౌరులే టార్గెట్‌గా ఉగ్రదాడికి ప్లాన్ వేసినట్లు దర్యాప్తులో తేలింది. పంజాబ్, దేశ రాజధాని ఢిల్లీలోని బీజేపీ నాయకులు, హిందువులను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టిచేందుకు ఐఎస్ఐ ప్రణాళిక రచించినట్లు సదరు వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. పంజాబ్ గ్యాంగ్‌స్టర్‌లు, రాడికల్ గ్రూపులు ఈ దాడి కోసం ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపినట్లు అధికారులు చెబుతున్నారు.

**కశ్మీర్‌లోకి చొరబడ్డ ఉగ్రవాదులు?**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించడానికి పాకిస్థాన్ నుంచి ఏడుగురు ఉగ్రవాదులు కశ్మీర్‌లోని ప్రవేశించారని ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ క్రమంలోనే పఠాన్‌కోట్ సమీపంలోని ఓ గ్రామంలో అధునాతన ఆయుధాలతో అనుమానిత ఉగ్రవాదుల కదలికలను గుర్తించాయి. జమ్మూ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా భద్రతా బలగాలపై జరుగుతున్న దాడుల వెనుక పాకిస్థాన్ కుట్ర ఉన్నట్లు సైనికులు అనుమానిస్తున్నారు. అధికారులు అప్రమత్తమై ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఉగ్ర కుట్రల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన భారత బలగాలు అమర్‌నాథ్ యాత్రకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో అమర్‌నాథ్ గుహల్లో సహజసిద్ధంగా ఏర్పడే మంచు లింగాన్ని దర్శించుకునేందుకు ఏటా దేశ నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఈ ఏడాది జూన్ 29న యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4 లక్షలకుపైగా భక్తులు దేశ విదేశాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

# ముంబైలో కుప్పకూలిన మూడంతస్తుల భవనం



**ముంబై:** నవీ ముంబైలో విషాదం చోటు చేసుకుంది. షాబాజ్ ప్రాంతంలో మూడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ భవనం శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే.. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటన స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. శనివారం తెల్లవారు జామున 5గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుందని నవీ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కైలాస్ షిండే తెలిపారు. కుప్పకూలిన భవనం జీప్లస్3 భవనం. ఇందులో 13ప్లాట్లు ఉన్నాయి. భవనం శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కూలిన భవనం 10ఏళ్ల నాటి భవనమని, ఈ ఘటనపై విచారణ జరుగుతుందని కమిషనర్ తెలిపారు. భవన యాజమానిపైనా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. ఇదిలాఉంటే.. గత వారం రోజుల నుంచి ముంబైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే, ఈ భవనం కూలిపోవడానికి కారణాలు ఏమిటనే విషయంపై అధికారులు దృష్టిసారించారు.






# 'మార్గదర్శి'లో ఘనంగా బోనాల పండుగ



**కోనరావుపేట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కోలనూర్ మార్గదర్శి పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దుర్గామాత, కాళికాదేవి వేషధారణలో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్నివీరులకు రిజర్వేషన్లు ప్రకటించిన 6 రాష్ట్రాలు



**న్యూఢిల్లీ:** కార్గిల్ దివస్ సందర్భంగా అగ్నివీర్ లుగా త్రివిధ దళాల్లో సేవలు అందించిన వారికి రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలు ప్రకటించాయి. వివాదా స్పద అగ్నిపథ్ పథకం కింద సైనికులను స్వల్పకాలికంగా చేర్చడంపై ఆగ్రహాన్ని చల్లార్చడానికి, వారిని రెగ్యులర్ సర్వీసులో కొనసాగించకపోతే వారికి రక్షణ కవచం కల్పించే ప్రయత్నంలో భాగంగా రాష్ట్రాలు ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని పోలీసు, ఇతర సెక్యూరిటీ సర్వీసుల్లో ఈ రిజర్వేషన్లను ప్రకటించాయి.

**అగ్ని వీర్ పథకం**

కేంద్రం 2022 జూన్ లో అగ్నిపథ్ పథకాన్ని ప్రారంభించింది. ఇది 17.5 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులను నాలుగు సంవత్సరాల కాలానికి సాయుధ దళాల్లో నియమించడానికి వీలు కల్పించింది. అయితే, వీరిలో 25% మందిని మాత్రమే సాయుధ దళంలో శాశ్వతంగా కొనసాగిస్తారు. మిగతా, 75% మంది నాలుగేళ్ల తరువాత రిటైర్ కావాల్సి ఉంటుంది. వారికి ఇతర ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రాలు తమ పరిధిలోని ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారత్ విజయం సాధించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆరు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రకటన చేశాయి. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న హర్యానాలో ప్రభుత్వం జూలై 17న కొన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో అగ్ని వీరులకు 10 శాతం రిజర్వేషన్లు, ఇతర సర్వీసుల అర్హతలో వయోపరిమితి సడలింపును ప్రకటించింది. రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుళ్లు, ఫారెస్ట్, జైల్ గార్డులను రిక్రూట్ చేసేటప్పుడు రాష్ట్రానికి చెందిన అగ్నివీరులకు ప్రాధాన్యత ఇస్తామని ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి చెప్పారు. అగ్నివీరులకు నిర్ణీత రిజర్వేషన్ కోటా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలు జారీ చేస్తుందని, ఈ నియామకాల్లో వారికి ప్రాధాన్యం లభించేలా చూస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం అగ్నివీరులకు పోలీసు, భద్రతా దళాల్లో రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చెప్పారు. షార్ట్ సర్వీస్ సైనికులకు రాష్ట్ర పోలీసు శాఖలో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ మాఝీ తెలిపారు. హర్యానా మాదిరిగానే ఒడిశా కూడా ఇతర సర్వీసులకు అర్హతలో వయోపరిమితి సడలింపును ప్రకటించింది. రాష్ట్రంలోని యూనిఫాం బలగాల్లో పది శాతం పోస్టులను అగ్నివీర్లకు రిజర్వు చేస్తామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం తలెత్తిన పరిస్థితుల్లో తరచూ సైన్యాన్ని మోహరించకుండా నిరోధించడానికి 1948 లో ఏర్పాటు చేసిన రాష్ట్ర పోలీసు, ప్రావిన్షియల్ ఆర్మ్డ్ కాన్స్టాబులరీలో అగ్నివీరులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. స్వల్పకాలిక నియామక పథకం కింద చేరిన సైనికులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి హామీ ఇచ్చారు.

# అసోం సమాధులకు యునెస్కో గుర్తింపు



**గౌహతి:** అస్సాంలో అహోమ్ రాజవం శీకులు నిర్మించిన సమాధులను శుక్రవారం యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలాల జాబితాలో చేర్చిం ది. ఈశాన్య భారతం నుంచి ఈ జాబితాలో చేరిన మొట్టమొదటి వారసత్వ సంపదగా ఈ సమాధులు రికార్డులకెక్కాయి. భారత్‌లో జరుగుతున్న యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సమావేశాలలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అస్సాంలోని పిరమిడ్ల వంటి మట్టి సమాధులను మోయిదమ్ అంటారు. 600 ఏళ్లపాటు అస్సాంను పాలించిన టాయ్-అహోం రాజవంశం తమ పూర్వీకులను చరాయ్ దేవ్‌లో మట్టితో పిరమిడ్ ఆకృతిలో నిర్మించిన దిబ్బలలో సమాధి చేసేది. ఈ సమాధి దిబ్బలపై పచ్చగడ్డి పెరిగి హరిత కవర్ణం సంతరించుకుంది. వారసత్వ కట్టడం హోదా కోసం మో యిదమ్‌లు నామినేషన్ పత్రం దశాబ్దం క్రితం పంపించారు. యునెస్కో గుర్తింపు రావడంపై సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ ఇవాళ సువర్ణాక్షరా లతో లిఖితమవుతుందని అన్నా రు. యునెస్కోకు కృతజ్ఞతలు తెలుపుతూ.. మోయిడమ్స్ ప్రాధాన్యతను అర్థం చేసుకు న్నందుకు యునెస్కో, ప్రపంచ వారసత్వ కమిటీకి ధన్యవాదా లు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సీఎం హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ "మొయిదమ్‌లు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో సాంస్కృతిక ఆస్తి. యునెస్కో గుర్తింపు రావడం అసోం సాధించిన గొప్ప విజయం. ఈశాన్య భారత దేశం నుంచి ఈ గుర్తింపు పొందడం తొలిసారి. కజిరంగా, మనస్ నేషనల్ పార్కుల తర్వాత, ఇది అస్సాం మూడవ ప్రపంచ వారసత్వ సంపాదగా నిలిచింది" అని హిమంత అన్నారు.



# కేంద్ర హెం మంత్రి అమిత్ షాపై శరద్ పవార్ ఘాటు వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాపై విరుచుకుపడ్డారు. అత్యంత అవినీతి పరుడు శరద్ పవార్ అని అమిత్ షా చేసిన కామెంట్లపై ఆయన నిప్పులు చెరిగారు. గతంలో ఓ కేసుకు సంబంధించిన అమిత్ షాను సుప్రీం కోర్టు రెండేళ్లు బహిష్కరించిందని చురకలు అంటించారు. కొన్నిరోజుల క్రితం అమిత్ షా నాపై ఆరోపణలు చేశారు. దేశంలోని అవినీతిపరులందరికీ శరద్ పవార్ ఒక కమాండర్ అని పేర్కొన్నారు. అయితే.. చట్టాన్ని దుర్వినియోగం చేశారంటూ ఓ కేసులో సుప్రీంకోర్టు ఆయనని రెండేళ్ల పాటు గుజరాత్ నుంచి బహిష్కరించింది. అలాంటి వ్యక్తి దేశహెూంమంత్రిగా ఉండటం విచిత్రంగా ఉంది. దేశం ఎలాంటివారి చేతిలో ఉందో మనమంతా ఆలోచించుకోవాలి. ఇలాంటి వారు దేశాన్ని వందశాతం తప్పుడు మార్గంలో నడిపిస్తారు.' అంటూ శరద్ పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు.



# లైంగిక దాడి కేసులో కర్ణాటక మాజీ సీఎంకు రిలీఫ్

**బెంగళూరు:** మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ సీనియర్ నాయకుడు, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్. యడ్యూరప్పను అరెస్ట్ చేయరాదంటూ సీఐడీ అధికారులకు మధ్యంతర ఆదేశాలు జారీ చేసిన కర్ణాటక హైకోర్టు ఆ ఆదేశాలను మరో ఒక వారం పాటు పొడిగించింది. హైకోర్టు ఆదేశాలతో బీఎస్. యడియూరప్ప తాత్కాలికంగా ఊపిరిపీల్చుకున్నారు. ఈ కేసులో తన మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసి ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని మాజీ సీఎం యాడియూరప్ప దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి శుక్రవారం జస్టిస్ కృష్ణ ఎస్. దీక్షిత్ ధర్మాసనం ముందు విచారణకు వచ్చాయి. సోమవారం నుంచి మరో బెంచ్ (రోస్టర్ మార్పు) ముందు ఈ పిటిషన్లు విచారణకు రానున్నందున బెంచ్ విచారణను వారం రోజులపాటు వాయిదా వేసింది. అప్పటి వరకు మాజీ సీఎం యడ్యూరప్పను అరెస్టు చేయవద్దని సీఐడీకు కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. మాజీ సీఎం యడ్యూరప్ప వ్యక్తిగత సహాయకుడు కోర్టుకు హాజరుకాకుండా మినహాయింపు ఇస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను కోర్టు పొడిగించింది. మైనర్ పై లైంగిక వేధింపుల ఆరోపణపై బెంగళూరు సిటీలోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఇదే ఏడాది మార్చి 14వ తేదీన మాజీ సీఎం బీఎస్. యడ్యూరప్పపై పోక్సో (లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ) చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. దీంతో కర్ణాటక ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును సీఐడీకి చెందిన సిట్‌కి బదిలీ చేసింది. ప్రత్యేక పోక్సో కోర్టు సమన్లుజారీ చేసిన తర్వాత మాజీ సీఎం బీఎస్. యడ్యూరప్ప ముందస్తు బెయిల్‌ను కోరుతున్నారు. లోక్ సభ ఎన్నికలకు ముందు కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప మీద కేసు నమోదు అయ్యింది. అయితే రాజకీయ కక్షలతో మాజీ సీఎం యడియూరప్ప మీద కేసు నమోదు అయ్యిందని కొందరు ఆరోపించారు.

# బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల





మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు

# బ్లడీ ఇష్క్.. సాగతీత సినిమా

అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం 'బ్లడీ ఇష్క్'. ఓటీటీ 'డిస్నీహాట్‌స్టార్'లో ఈ మూవీ శుక్రవారం విడుదలైంది. థియేటర్లలో విడుదలే లక్ష్యంగా రూపొందినప్పటికీ కొన్ని సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజ్ కావడం గమనార్హం. ఆ జాబితాలోదే 'బ్లడీ ఇష్క్' చేరింది. అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో విక్రమ్ భట్ తెరకెక్కించిన చిత్రమిది.అనగనగా ఓ ఐలాండ్. అక్కడ ఇంద్రభవనం లాంటి ఇల్లు. ఆ ఇంట్లో రోమేశ్, నేహా దంపతులు (వర్ధన్ పూరి, అవికా గోర్) మాత్రమే ఉంటారు. భర్తతో ఉన్నప్పుడు ధైర్యంగానే ఉన్నా ఒంటరిగా ఉంటే మాత్రం నేహా భయపడిపోతుంటుంది. ఆ బంగ్లాలో ఏదో ఉందని అనుమానించే నేహాకు అందుకు తగ్గట్టే రాత్రి వేళ విచిత్రమైన శబ్దాలు వినిపిస్తుంటాయి. దీంతో, అదృశ్య శక్తి అదంతా చేస్తోందా? ఈ ఘటన వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తుంది. ఇదే విషయాన్ని తన భర్తకు చెప్పగా అతడు మెల్లగా టాపిక్‌ను డైవర్ట్ చేస్తుంటాడు. రోమేశ్ అసలు విషయాన్ని దాచిపెట్టడానికి కారణమేంటి? నేహా ఊహించినట్టు అక్కడ దెయ్యం ఉందా? రోమేశ్ తండ్రి (రాహుల్ దేవ్), ఆయనకు కాబోయే రెండో భార్య (జెన్నీఫర్ పిచినటో) చావుకు కారకులెవరు? రోమేశ్ ఫ్యామిలీ గురించి పూర్తిగా తెలుసుకున్న నేహా చివరకు ఏం చేసిందనేది చిత్ర కథ. ఎడిటింగ్ టేబుల్ వద్దే సినిమా ఫలితం తెలిసిపోతుంది' అంటుంటారు సినీ పండితులు. అలా 'బ్లడీ ఇష్క్' టీమ్ జాగ్రత్తపడి స్ట్రెయిట్‌గా ఓటీటీలో రిలీజ్ చేసినట్టుంది. 'హారర్ థ్రిల్లర్' అంటూ ఈ సినిమాని ప్రచారం చేయడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, మసిపూసి మారేడుకాయ చేసినట్టుగా అక్రమ సంబంధం చుట్టూ అల్లుకున్న కథను హారర్ కోణంలో చూపించారు. పెళ్లికి ముందు తన భర్త చేసిన తప్పిదం గురించి తెలిసిన భార్య ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. నేపథ్య సంగీతంతో కొంతమేరకు ఉత్కంఠ క్రియేట్ చేయగలిగారు. హీరోయిన్ ప్రాణాపాయ స్థితిలో ఉండే ఎంట్రీ సీన్ ఏం జరిగిందోనన్న ఆసక్తి రేకెత్తించినా తర్వాత 'ఇందులో ఏం లేదు' అనే సంగతి ప్రేక్షకుడి అర్థమైపోతుంది. హీరోయిన్ గతమేంటో చెప్పే క్రమంలో తరచూ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ చూపించడంతో గందరగోళం నెలకొంది. తెరపై కనిపించేది తక్కువ పాత్రలే అయినా క్లారిటీ మిస్ అయింది. ఆ ఇంట్లో ఏదో ఉందని హీరోయిన్ అనడం.. హీరో మేనేజ్ చేయడం.. అతడు చెప్పింది తప్పని తెలుసుకున్న హీరోయిన్ ఫీలవడం.. ఈ సీక్వెన్స్‌తోనే ఫస్టాఫ్ పూర్తవుతుంది. అసలే సాగదీత అనుకుంటే మధ్యలో పాటలు ఇరికించి, ప్రేక్షకుడి సహనానికి పరీక్ష పెట్టారు. ఆ క్రమంలోనే రోమేశ్ తండ్రి, ఆయనకు కాబోయే రెండో భార్య ప్రస్తావన, లవ్- లస్ట్‌కు మధ్య తేడా ఏంటో దర్శక, రచయితలు తమదైన శైలిలో వివరించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతానికి హిందీ ఆడియో మాత్రమే అందుబాటులో ఉంది.హారర్ టచ్ ఉన్న కథల్లో నటించడం అవికా గోర్‌కు కొత్తేమీ కాదు. 'రాజుగారి గది 3', '1920: హారర్స్ ఆఫ్ ది హార్ట్' వంటి సినిమాలతో థ్రిల్ పంచిన ఆమె ఇందులో నేహాగా మెప్పిస్తారు. వర్ధన్ పూరి యాక్టింగ్ ఓకే. స్క్రీన్ ప్రెజెన్స్ వీరికే ఎక్కువ. హీరో తండ్రిగా రాహుల్ దేవ్ అతిథిగా మెరిశారు. జెన్నీఫర్ పిచినటో గ్లామర్ పాత్రలో కనిపిస్తారు.




# అక్టోబర్ 4న జపాన్‌లో హను-మాన్ విడుదల



తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్' సినిమా జపాన్‌లో రిలీజ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 4న అక్కడి ఈ చిత్రం అలరించనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మతాజాగా ట్వీట్ చేశారు. 'విడుదలైన అన్నిచోట్ల సెన్సేషన్ క్రియేట్ చేసిన 'హనుమాన్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడి వారికి వినోదాన్ని పంచనుంది. అక్టోబర్ 4న జపనీస్ సబ్‌టైటిల్ వెర్షన్ విడుదల కానుందని పేర్కొన్నారు. దీనికి హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి తీసిన ఈ చిత్రంలో తేజ సజ్జా హీరోగా నటించగా.. అమృతా అయ్యర్ కథానాయికగా నటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. రూ.40 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు రూ.300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి 'జై హనుమాన్' రానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. 2025లో ఈ సినిమా విడుదల కానుంది. జనవరి నెలలోనే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉంటుంది. సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు అని ప్రశాంత్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.



# యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా

## - తృప్తి దిమ్రి


యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాకూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక - నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం.

# దుర్గా మంటపాల నిర్వహణకు ₹365 కోట్లు

## మమత బెనర్జీ నిర్ణయంతో నిధులు వృథా
## నిధుల దుర్వినియోగంపై విపక్షాల మండిపాటు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో దుర్గాష్టమి నవరాత్రులు అత్యంతం వైభవంగా జరుపుకుంటారు. అతిపెద్ద పండుగైన దుర్గాదేవి నవరాత్రులకు రెండు నెలల ముందునుంచే భారీగా ఏర్పాట్లు చేస్తుంటారు. అయితే పండుగకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. పండుగ ఏర్పాట్లకు సంబంధించి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుర్గాదేవి మండపాల నిర్వాహకులకు మరోసారి శుభవార్త చెప్పారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులపై వరాల జల్లు కురిపించారు. బెంగాల్‌లోని 43వేల దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి 85వేల రూపాయలు ఇవ్వబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఇది గతేడాది ప్రకటించిన దానికంటే 15 వేలు ఎక్కువ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదే ఇప్పుడు వివాదానికి దారి తీస్తోంది. వాస్తవానికి.. దుర్గాదేవి మండపాలకు ప్రతి ఏడాది నిధులను పెంచేలా సీఎం మమతా బెనర్జీ 2011లో నిర్ణయం తీసుకున్నారు. 2011లో దుర్గాదేవి పండుగ నిర్వాహకులకు ఇచ్చే ప్రోత్సాహం 25 వేలతో ప్రారంభం కాగా.. తాజాగా.. 85 వేలకు చేరుకుంది. దుర్గాదేవి పూజా మండపాల నిర్వహణకు గతేడాది 70వేల రూపాయలు అందజేశారు. ఇక.. ఈ సంవత్సరం 85వేల రూపాయలు ఇస్తామని, వచ్చేయేడు లక్ష రూపాయలు ఇస్తామని మమ తా బెనర్జీ ప్రకటించారు. అంతేకాదు.. దుర్గాదేవి మండపాలకు ఇచ్చే విద్యుత్ రాయితీని కూడా 75శాతానికి పెంచుతూ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. బెంగాల్ ప్రభు త్వ ప్రకటనలపై పెద్దయెత్తున విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభు త్వం దగ్గర డబ్బులు లేవు కానీ.. దుబారా ఖర్చు ల కోసం వందల కోట్లు కేటాయిస్తుందని మండి పడుతున్నారు. గతేడాది దుర్గాదేవి పూజా మండ పాల కోసం 280కోట్లు ఖర్చు చేసి న ప్రభుత్వం.. ఈ ఏడాది 365 కోట్ల రూపాయ లు ఖర్చు చేస్తుందని ఆర్థిక నిపుణులు చెప్తున్నా రు. మొత్తంగా.. విమర్శల సంగతి ఎలా ఉన్నా.. బెంగాల్ ప్రభుత్వ నిర్ణయంపై దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు

- ప్రజాగ్రహంలో కొట్టుకుపోయిన నేతలు
- ఆత్మవిమర్శతో పాలన చేస్తేనే అభివృద్ధి

**న్యూఢిల్లీ:** అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఇటీవలి ఎన్నికల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరిగింది. నిరంకుశంగా పాలించి, అప్పులను మిగిల్చిన నేతల్లో పాశ్చాత్తాపం కానరావడం లేదు. వీరి పాలన దేశానికి ఓ హెచ్చరిక కావాలి. ప్రజలు క్షేత్రంగా చేసుకుని పాలన చేయాలి. ప్రజాగ్రహంలో ఎన్టీఆర్ లాంటి వారు కూడా కొట్టుకు పోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు యమూల్యం చెల్లించుకుంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. ఇప్పుడు ఆయనకే ఉనికిలేకుండా పోయింది. ఇక తెలంగాణలో తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ఇంతటి విపత్కర ఎదుర్కో వాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. విపక్షాలు పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. ఈ కారణం గా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ కనిపించింది. రేవంత్ రెడ్డిని ప్రత్యమ్నాయ నేతగా చూసి ఎన్నకున్నారు. అయినా కెసిఆర్ ఆయన కుటుంబ పార్టీలో మార్పు కానరావడం లేదు. ఎపిలో కూడా అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అరాచకం చేస్తోదని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు ఓటుతో పక్కకు తప్పించడంతో కళ్లు బైర్లు కమ్మాయి. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు జగన్ పలవరిస్తున్నారు. బెంగాల్లో కమ్యూని స్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులు తున్నాయి. కర్నాటకలో బిజెపి పాలనలను ఈసడించుకున్న ప్రజలు అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోడీకి ప్రజలు గట్టి దెబ్బనే కొట్టారు. గతంలో 320 సీట్ల వరకు సంపాదించిన బిజెపి 240 సీట్లకు పరిమితం అయ్యింది. ఎన్‌డిఎ మిత్రపక్షాల ఊతకర్రతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ లేదా జగన్ తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేసి దివాళా తీయించారు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో ఇద్దరు నేతలు విఫలమవుతున్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలనిఉ నిర్లక్ష్యం చేశారు. పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇది గమనించి వారినే దూరం పెట్టారు. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదని రుజువు చేశారు. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉచిత హామీలను పక్కన పెట్టి పాలన సాగించాలి.

# కాలేయ వ్యాధులకు దూరంగా ఉండాలి

## ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి
## నేడు 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం

**న్యూఢిల్లీ :** ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు , నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అయితే 2011లో జూలై 28వ తేదీని ప్రపంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము.హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు.కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.



# శ్రీలంకపై టీమిండియా అద్భుత విజయం

- 43 పరుగుల తేడాతో టీమిండియా విక్టరీ
- 19.2 ఓవర్లలో 170 పరుగులకు శ్రీలంక ఆలౌట్



**పల్లెకెలె:** శ్రీలంకతో టీ20 సిరీస్ లో టీమిండియా గెలుపుతో బోణీ కొట్టింది. పల్లెకెలెలో జరిగిన తొలి టీ20 మ్యాచ్ లో టీమిండియా 43 పరుగుల తేడాతో ఆతిథ్య శ్రీలంకను ఓడించింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 213 పరుగులు చేసింది. 214 పరుగుల భారీ లక్ష్యఛేదనను శ్రీలంక ఆరంభించిన తీరు చూస్తే... ఆ జట్టు గెలుపుపై ఎవరికీ సందేహాలు కలగవు. ఆ జట్టు స్కోరు 8 ఓవర్లకే 80 పరుగులు దాటింది. ఓపెనర్లు పత్తుమ్ నిస్సాంక 79, కుశాల్ మెండిస్ 45 పరుగులతో భారత బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఆ తర్వాత కూడా 14 ఓవర్లలో 140 పరుగులు చేసిన విజయం దిశగా దూసుకుపోతు న్నట్టు కనిపించింది. కానీ, టీమిండియా బౌలర్లు కీలక సమయంలో రాణించడంతో శ్రీలంక అక్కడ్నించి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. చివరికి 19.2 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ చరిత్ అసలంక (0), మాజీ కెప్టెన్ దసున్ షనక (0) డకౌట్ కావడంతో లంక విజయావకాశాలను ప్రభావితం చేసింది. కుశాల్ పెరీరా 20, కమిందు మెండిస్ 12 పరుగులు చేశారు. మిగతా అంతా సింగిల్ డిజిట్ కే పరిమితయ్యారు. టీమిండియా బౌలర్లలో పార్ట్ టైమ్ బౌలర్ రియాన్ పరాగ్ 3 వికెట్లు పడగొట్టడం విశేషం. అర్షదీప్ సింగ్ 2, అక్షర్ పటేల్ 2, మహ్మద్ సిరాజ్ 1, రవి బిష్ణోయ్ 1 వికెట్ తీశారు. ఈ విజయంతో టీమిండియా 3 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో 1-0తో ముందంజ వేసింది. ఇరుజట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ రేపు (జులై 28) ఇదే మైదానంలో జరగనుంది. కాగా, టీమిండియా హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ కూడా విజయంతో ప్రస్థానం ఆరంభించినట్టయింది.



# పారిస్ ఒలింపిక్స్‌లో పతకం దిశగా భారత్

- షూటింగ్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన మను భాకర్
- తొలిరోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు
- సాత్విక్ - చిరాగ్ జోడీ ముందంజ.. రెండో రౌండ్‌కు లక్ష్యసేన్



**పారిస్:** పారిస్ వేదికగా జరుగుతు న్న 2024 ఒలింపిక్స్‌లో షూటర్ మను భాకర్ పతకం దిశగా అడుగు ముందుకేసిం ది. భారత్ ఎన్నో ఆశలు పెట్టుకున్న షూటిం గ్ విభాగంలో షూటర్ మను భాకర్ సత్తా చాటింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో ఆమె ఫైనల్‌కు దూసుకెళ్లింది. దాంతో పారిస్ ఒలింపిక్స్ 2024 లో ఫైనల్‌కు చేరిన తొలి భారత క్రీడాకారిణి అయ్యారు. మను భాకర్ 580-27% స్కోరుతో క్వాలిఫయింగ్ రౌండ్‌లో 3వ స్థానంలో నిలిచి.. ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నారు. మరోవైపు మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్యాలిఫికేషన్‌లో మరో భారత షూటర్ రిథమ్ సంగ్వాన్ 573 పాయింట్లతో 15వ స్థానానికి పరిమితమయ్యారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్స్ జూలై 28 (ఆదివారం) మధ్యాహ్నం 3.30 గంటలకు షురూ అవుతుంది. ఇందులో మను క్వాలిఫికేషన్ రౌండ్‌లో మొదటి స్థానంలో నిలిచిన హంగేరి క్రీడాకారిణి మేజర్ వెరోనికా, రెండో స్థానంలో నిలిచిన హెూ యే జిన్‌ల నుంచి గట్టి పోటీని ఎదుర్కోనుంది.

## సాత్విక్ - చిరాగ్ జోడీ ముందంజ.. రెండో రౌండ్‌కు లక్ష్యసేన్

భారత ఏస్ డబుల్స్ జోడీ విశ్వ క్రీడలను విజయంతో ఆరంభించింది. ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి ద్వయం పారిస్ ఒలింపిక్స్‌లో బోణీ కొట్టింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఫ్రాన్స్ జంట ల్యూకస్ కోర్వీ, రొనన్ లాబర్‌పై గెలుపొందింది. 47 నిమిషాల పాటు మోరాహెూరీగా సాగిన పోరులో భారత ద్వయం ప్రత్యర్థికి ఏమాత్రం చాన్స్ ఇవ్వలేదు. తొలి సెట్‌ను 21-17తో గెలుపొందిన సాత్విక్ - చిరాగ్ రెండో సెట్‌లోనూ దూకుడుగా ఆడారు. దాంతో, 21-14తో వెనకబడిన ఫ్రాన్స్ జంటకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో సీత్విక్, చిరాగ్ జంట రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది.

## రెండో రౌండ్‌కు లక్ష్యసేన్

పురుషుల సింగిల్స్‌లోనూ భారత షట్లర్ లక్ష్యసేన్ సత్తా చాటాడు. అద్భుత విజయంతో రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. శనివారం జరిగిన మ్యాచ్‌లో కెవిన్ కార్డాన్ పై లక్ష్యసేన్ అలవోకగా గెలుపొందాడు. తొలి సెట్‌ను 21-8తో సొంతం చేసుకున్న భారత షట్లర్‌కు రెండో సెట్‌లో గట్టి పోటీనిచ్చాడు. అయితే.. ఏమాత్రం పట్టువిడవని లక్ష్యసేన్ 22-20తో సెట్‌ను ముగించి కెవిన్‌కు చెక్ పెట్టాడు.

# పివి సింధు డ్రెస్ కోడ్‌పై తీవ్ర దూమారం!

### దేశం పరువుతీసేలా ఉందని నెటిజన్లు ఆగ్రహం

### మనవారు ధరించిన కుర్తా పైజామా డిజైన్‌పై కూడా విమర్శలు



**ప్యారిస్:** ఒలింపిక్స్ లాంటి ప్రతిష్టాత్మక క్రీడా పోటీల్లో పతకాలు గెలిచి.. దేశ ప్రతిష్టతను పెంచాలనే లక్ష్యంతో భారత అథ్లెట్ల బృందం ప్యారిస్‌లో అడుగుపె ట్టింది. అట్టహాసంగా మొదలైన ప్యారిస్ ఒలింపిక్స్ 2024 ప్రారంభ వేడుకల్లో మన తెలుగమ్మాయి, ఇండియన్ స్టార్ షట్లర్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా.. భారత జాతీయ జెండాను చేతబట్టి.. భారత అథ్లెట్ల బృందానికి నాయక త్వం వహించింది. ఈ అరుదైన దృశ్యాలను చూసి.. భారతీయులు పులకించిపోయారు. అయితే.. ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో పాల్గొనేందుకు ముందు ఇండియన్ అథ్లెట్లకు ఇచ్చిన డ్రెస్ కోడ్ చీరలో ఉన్న ఫొటోలను పీవీ సింధు తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పీవీ సింధు ధరించిన చీరపై వివాదం చెలరేగింది. ఇదే డ్రెస్ కోసం.. దేశం పరువుతీసేలా ఉందని, ఇంత కంటే మంచి డ్రెస్‌లు, చీరలు ముంబై వీధుల్లో రూ.100కి, రూ.200లకి కూడా దొరుకుతాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒలిపింక్స్ లాంటి ప్రతిష్టాత్మక వేదికపై భారతదేశం పరువుతీసేలా డ్రెస్ కోడ్‌ను డిజైన్ చేశారంటూ చాలా మంది విమర్శలు చేస్తున్నారు. పీవీ సింధు పెట్టిన ఫొటోలపై బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ స్పందిస్తూ.. తరుణ తహిలియా నీ.. మీరు డిజైన్ చేసిన ఈ యూనిఫామ్స్ కంటే మంచి చీరలు రూ.200లకు ముంబై వీధుల్లో అమ్ముతారు. చౌకైన పాలిస్టర్ వస్త్రంతో, ఇకత్ ప్రింట్, జాతీయ జెండా రంగులతో డిజైన్ చేసిన డ్రెస్ కోడ్ అధ్వానంగా ఉందంటూ విమర్శించారు. చివరి నిమిషాల్లో హడావిడిగా వీటిని డిజైన్ చేశారా? అంటూ పేర్కొన్నారు. అలాగే ఈ చీర ధరించిన క్రీడాకారిణి గురించి తాను అగౌరవంగా మాట్లాడం లేదని, కేవలం డిజైన్ గురించే చెబుతున్నట్లు నందితా వివరణ ఇచ్చారు. అలాగే మనవారు ధరించిన కుర్తా పైజామా డిజైన్‌పై కూడా విమర్శలు వస్తున్నాయి. మరీ ఇంత దారుణంగా డిజైన్ చేశారేంటి అంటూ నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మన సంస్కృతి సంప్రదాయం ఒట్టి పడేలా మంచి డిజైన్ చేసి ఉండాల్సిందంటూ సూచిస్తున్నారు. కాగా.. భారత అథ్లెట్ల కోసం రూపొందించిన ఈ డ్రెస్ కోడ్‌ను ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ తరుణ తహిలియానీ డిజైన్ చేశారు.



# పారిస్ ఒలింపిక్స్‌కు బీహార్ ఎమ్మెల్యే

**ప్యారిస్:** పారిస్ వేదికగా జరుగుతున్న ఒలింపిక్స్ కోసం భారత క్రీడాకారులు సర్వ సన్నద్ధమయ్యారు. మొ త్తం 117 మంది భారతీయ క్రీడాకారులు ఈ పోటీ కోసం తరలివెళ్లారు. వారిలో బీహార్‌కు చెందిన ఎమ్మెల్యే శ్రేయసి సింగ్ ఒకరు. బీహార్‌లోని జముయ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన శ్రేయసి షూటింగ్ క్రీడాకారిణి. 2014 లో గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో డబుల్ ట్రాప్ విభాగంలో రజత పతకం అందుకుంది. అలాగే 2018లో గోల్డ్‌కోస్ట్‌లో జరిగిన పోటీల్లో స్వర్ణ పతకాన్ని అందుకుంది. అర్జున అవార్డు గ్రహీత కూడా అయిన శ్రేయసి పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణం చేజిక్కించుకోవాలని కృత నిశ్చయంతో ఉంది. శ్రేయసి ఫరీదాబాద్‌లోని మానవ్‌రచనా యూనివర్సిటీలో ఎంబీఏ చేసిన శ్రేయసి 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జముయ్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. శ్రేయసిది పూర్తిగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. దీంతో ఆమె అనివార్యంగా రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. రాజకీయాల్లోకి రావడంతో ఆమె ఎంతో ఇష్టమైన షూటింగ్‌కు తగినంత సమయం కేటాయించలేకపోతోంది. పైగా ఆమె నియోజకవర్గంలో షాట్‌గన్ రేంజ్ అందుబాటులో లేదు. అయినప్పటికీ శ్రేయసి ప్రాక్టీస్ కోసం ఢిల్లీ వెళ్లి వస్తుంటుంది. ఒకపక్క ఎమ్మెల్యేగా, మరోవైపు క్రీడాకారిణిగా శ్రేయసి తన బాధ్యతలను చక్కగా నిర్వహిస్తోంది. ప్రాక్టీస్ కోసం ఢిల్లీకి వెళ్లడం, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు జముయ్ రావడం.. ప్రస్తుతం ఆమె రైలు ద్వారా అప్ అండ్ డౌన్ చేస్తోంది. ఇక, పారిస్ ఒలింపిక్స్‌లో దేశానికి పతకం అందించాలనే కృత నిశ్చయంతో ఉంది. ఆమె ఆశయం నెరవేరాలని కోరుకుందాం.




# జేపీఎల్ చాంపియన్ టీవీ9

### ఫైనల్‌లో తడబడిన ఎన్టీవీ

**హైదరాబాద్ స్పోర్ట్స్, ప్రజానావ:** వారం రోజులుగా ఉత్సాహంగా జరుగుతున్న కేఎస్‌జీ జర్నలిస్టు టీ20 ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) శనివారం ముగిసింది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో ఎన్టీవీపై టీవీ9 12 పరుగుల తేడాతో నెగ్గి, జేపీఎల్ సీజన్-1 చాంపియన్‌గా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ద టోర్నీ అవార్డు ఎన్టీవీ ప్లేయర్ కిరణ్‌కు, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు టీవీ9 ప్లేయర్ జగదీష్‌కు లభించింది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్ కలిసి విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, క్రికెటర్లకు పతకాలు ప్రదానం చేశారు. మ్యాచ్ అనంతరం స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జాట్) తరఫున పది మంది దివ్యాంగ క్రీడాకారులకు నగదు ప్రోత్సాహక చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో త్రుక్ష ఫుడ్స్ ఎండీ భరత్ రెడ్డి, కేఎస్‌జీ సీఈఓ సంజయ్, లైఫ్‌స్పాన్ స్పోర్ట్స్ హెడ్ భరణి, స్మయిల్‌గార్డ్ ఫౌండర్ శరత్, జూపర్ ఎల్‌ఈడీ సీఈఓ ఒరుసు రమేశ్, మెడికవర్ తెలంగాణ హెడ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రోఫీపై భారత్ కన్ను

### నేడు శ్రీలంకతో ఆసియా కప్ ఫైనల్



**దంబుల్లా:** మహిళల ఆసియాకప్ ఫైనల్‌కు సర్వం సిద్ధమైంది. ఆదివారం జరిగే తుది పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఆతిథ్య జట్టు శ్రీలంకతో తలపడనుంది. భారత్, శ్రీలంకలు లీగ్ దశలో అజేయంగా నిలిచి నాకౌట్‌కు అర్హత సాధించాయి. బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీ ఫైనల్లో భారత్ ఘన విజయం సాధించింది. ఇక పాకిస్థాన్‌తో జరిగిన మరో సెమీస్‌లో శ్రీలంక అతి కష్టం మీద గట్టెక్కింది. ఈ మ్యాచ్‌లో భారత్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో టీమిండియా చాలా బలంగా ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే క్రికెటర్లకు జట్టులో కొదవలేదు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, ఓపెనర్ షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, హేమలత, పూజా వస్త్రకర్ తదితరులతో భారత్ చాలా బలంగా ఉంది. ఓపెనర్లు మంధాన, షఫాలీలు అద్భుత ఫామ్‌లో ఉన్నారు. ఇద్దరు ప్రతి మ్యాచ్‌లోనూ జట్టుకు శుభారంభం అందిస్తున్నారు. ఈసారి కూడా వీరి నుంచి మెరుగైన ఆరంభాన్ని జట్టు ఆశిస్తోంది. మంధాన సెమీస్‌లో కీలక ఇన్నింగ్స్‌తో అలరించింది. లంకపై కూడా మెరుపులు మెరిపించేందుకు సిద్ధమైంది. షఫాలీ కూడా జోరుమీదుంది. వీరిద్దరూ తమ మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగితే భారత్‌కు మరోసారి శుభారంభం ఖాయం. ఇక హర్మన్‌ప్రీత్, జెమీమా, హేమలతలకు కూడా దూకుడు మీద ఉన్నారు. హర్మన్‌ప్రీత్ జట్టును ముందుండి నడిపించేందుకు తహతహలాడుతోంది. జెమీమా కూడా బ్యాట్‌ను ఝులిపించాలనే పట్టుదలతో ఉంది. బ్యాటింగ్‌లో చాలా బలంగా ఉన్న టీమిండియా బౌలింగ్‌లో కూడా పటిష్టంగానే కనిపిస్తోంది. ఆసియా కప్‌లో భారత బౌలర్లు సమష్టి ప్రతిభతో జట్టును గెలిపిస్తున్నారు. రేణుకా సింగ్ అద్భుత బౌలింగ్‌తో అలరిస్తోంది. టీమిండియాను ఫైనల్‌కు చేర్చడంలో రేణుకా పాత్ర చాలా కీలకమనే చెప్పాలి. ఎలాంటి బ్యాటింగ్ లైనప్‌నైనా చిన్నాభిన్నం చేసే సత్తా ఆమెకు ఉంది. ఫైనల్ పోరులో రేణుకా సింగ్ జట్టుకు కీలకంగా మారింది. ఇక దీప్తి శర్మ కూడా మెరుగైన బౌలింగ్‌ను కనబరుస్తోంది. ప్రతి మ్యాచ్‌లోనూ పొదుపుగా బౌలింగ్ చేయడమే కాకుండా కీలక సమయంలో వికెట్లను తీస్తూ జట్టుకు అండగా నిలుస్తోంది. పూజా వస్త్రకర్, తనుజా కన్వర్, అరుంధతి రెడ్డి, రాధా యాదవ్ తదితరులు కూడా అద్భుత బౌలింగ్‌ను కనబరుస్తారు. ఇలా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా ఉన్న టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

## ఆత్మవిశ్వాసంతో లంక..

మరోవైపు ఆతిథ్య శ్రీలంక జట్టు కూడా ఆత్మవిశ్వాసంతో పోరుకు సిద్ధమైంది. కెప్టెన్ చమరి అటపట్టు అద్భుత ఫామ్‌లో ఉంది. శ్రీలంకను ఒంటిచేత్తో ఫైనల్‌కు చేర్చింది. భారత్‌పై కూడా చెలరేగేందుకు అటపట్టు సిద్ధమైంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన అటపట్టు విజృంభిస్తే భారత బౌలర్లకు కష్టాలు తప్పక పోవచ్చు. ఓపెనర్ విశ్మి, హర్షిత, కవిశా దిల్హారి, నీలాక్షి డి సిల్వా, హాసిని పెరీరా, అనుష్క సంజీవని తదితరులతో లంక చాలా బలంగా ఉంది. బౌలింగ్‌లోనూ లంక బలంగానే ఉంది. ప్రభోదని, ప్రియదర్శిని, అచిని కులసూర్య, అటపట్టు, కవిశా వంటి ప్రతిభావంతులైన బౌలర్లు జట్టులో ఉన్నారు. ఇక సొంత గడ్డపై పోరు జరుగుతుండడం కూడా లంకకు కలిసి వచ్చే అంశంగా చెప్పాలి.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657